# ఎంసీఏలో ఉచిత వైద్య శిబిరం

**రేపల్లెఅర్బన్, న్యూస్‌టుడే:** వైద్యుల సలహాలుపాటించి ఆరోగ్యంగా జీవించాలని రేపల్లె పురపాలక సంఘ కమిషనర్ సంపత్‌కుమార్ సూచించారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్నిపురస్కరించుకొని ఆదివారం స్థానిక కొత్తపల్లి కృష్ణమూర్తి మెడికల్ హాల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈదర లోకేష్ ఆర్థిక సహాయంతో రేపల్లె మెడికల్ కల్చ



**మందులు అందజేస్తున్న సంపత్‌కుమార్, వైద్యులు**

రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఎంసీఏ కార్యదర్శి రత్నాకరబాబు,ఉపాధ్యక్షులు వేజెళ్ల ప్రకాశరావు, ఐఎంఏ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, వైద్యులు వాసుదేవరావు, రాధాకృష్ణమూర్తి, రాజేశ్వరావు, పూర్ణానంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.